


# పోలింగ్ డే..

- ఉమ్మడి జిల్లాలో 18 మున్సిపాలిటీలు
  ఒక కార్పొరేషన్ కు నేడే ఎన్నికలు
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికార యంత్రాంగం
- 13న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- తొలిసారి మహబూబ్‌నగర్ కార్పొరేషన్
  మేయర్ పీఠంపై సర్వత్ర ఉత్కంఠ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ని 18 మున్సిపాలిటీలతో పాటు మహబూబ్‌నగర్ కార్పొరేషనుకు నేడు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 376 డివిజన్లు వార్డులలో ఎన్నికలకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. మంగళవారం తెల్లవారుజాము వరకు మద్యం డబ్బు పంపిణీ జోరుగా సాగినట్లు తెలుస్తున్నది. తొలిసారి కార్పొరేషన్ గా ఏర్పాటైన మహబూబ్‌నగర్ మేయర్ పీఠాన్ని ఎవరు చేజిక్కించుకుంటారు అని సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ప్రస్తుతం రాజకీయ నిపునులు విశ్లేషణ ప్రకారం ఏ పార్టీకి కూడా మ్యాజిక్ ఫిగర్ వచ్చే అవకాశం లేనట్లు తెలుస్తున్నది. ఈనెల 13న అభ్యర్థుల భవితవ్యం తేలనున్న నేపథ్యంలో మరో రెండు రోజులు వేచి చూడాల్సిందే.

**మహబూబ్‌నగర్ జిల్లాలో..**



82 వార్డులలో, 143 పోలింగ్ లొకేషన్లలో, 320 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. నారాయణపేట జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలో 72 వార్డులకు గాను 149 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా 900 మంది పోలీస్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. వనపర్తి జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు గాను 80 వార్డులు ఉండగా 1,17,441 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 230 ప్రిసైడింగ్ అధికారులు 2030 సహాయ ప్రిసైడింగ్ అధికారులు 687 మంది ఓపిఓలు ఎన్నికల విధులు నిర్వర్తించనున్నారు. గద్వాల జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలకు గాను 77 వార్డులు ఉన్నాయి. 189 పోలింగ్ స్టేషన్లో నేడు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల విధుల్లో సుమారు 2వేల మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

**జోరుగా మద్యం,డబ్బు..**



ఓటర్లకు గాలం వేసేందుకు ప్రధాన పార్టీలు జోరుగా మద్యం డబ్బు పంపిణీ చేసినట్లు తెలుస్తున్నది. మంగళవారం అర్ధరాత్రి వరకు కొంతమందిని సభ్యులుగా చేసి, వార్డుల వారీగా కొన్ని ఇండ్లు కేటాయించి ఓటర్ల సంఖ్య ఆధారంగా ప్రతి ఇంటికి డబ్బులు మద్యం పంపిణీ చేసినట్లు సమాచారం.

**వలస ఓటర్ల పై గురి..**

అన్ని ప్రధాన పార్టీలు వలస ఓటర్ల పై దృష్టి సారించాయి. హైదరాబాద్ లాంటి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి వివరాలు సేకరించి, ఫోన్లో ద్వారా సంప్రదించి వారికి ప్రయాణ ఖర్చులతో పాటు ఓటుకు వెయ్యి రూపాయల నుంచి 3000 వరకు ముట్ట చెబుతున్నారు. ఒక 2025 మందిని కలిపి ఒక మినీ బస్సు,50 మంది వరకు ఉంటే ఒక ప్రత్యేక టూరిస్టు ఏర్పాటు చేయించి దారి ఖర్చులతో పాటు భోజన సదుపాయం కల్పించి ఓటుకు మూడు వేల వరకు పంపిణీ చేసినట్లు సమాచారం.



# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్

**నారాయణపేట,ఫిబ్రవరి10 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికలపోలింగ్ నిర్వహణకోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద ఉన్న గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లాఎన్నికలఅధికారి,కలెక్టర్ సిక్తాపట్నాయక్ మంగళవారం సందర్శించి పరిశీలించారు. సిబ్బందికి అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లు,గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి సామాగ్రిని పక్కాగా అందించాలని అధికారులకు సూచించారు. చెక్‌లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి పూర్తిగా అందిందో లేదో సిబ్బంది నిర్ధారించుకోవాలని తెలిపారు. సిబ్బంది సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటిఇబ్బందులు తలెత్తినావెంటనే ఆర్వో లేదా స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లను కూడా పరిశీలించారు. అక్కడ సీసీకెమెరాలు ఏర్పాటుచేసి, విద్యుత్ అంతరాయం ఒక్క సెకను కూడా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేలా ముందస్తుగానే అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సకాలంలో ఓట్ల లెక్కింపు పూర్తిచేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ర్యాంపులు, వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించాలని, నిరక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో స్పెషల్ ఆఫీసర్ రామచందర్ నాయక్, మున్సిప ల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య, మాస్టర్ ట్రైనర్లు, ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో సైలెన్స్ పీరియడ్ అమలు

- ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు కఠిన చర్యలు,
- నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి,
జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు-2026 నేపథ్యంలో ఎన్నికల నియమావళిలో భాగంగా సైలెన్స్ పీరియడ్ అమలులో ఉన్నందున, ఎన్నికలతో ముడిపడిన అంశాలపై ఎవరూ పత్రిక ప్రకటనలు జారీ చేయరాదని, పత్రికా సమావేశాలు నిర్వహించరాదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నుంచి అనుమతి పొందిన అధికారులు మాత్రమే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై మాట్లాడేందుకు అనుమతి ఉంటుందని తెలిపారు. పోలింగ్‌ప్రక్రియ పూర్తయ్యేవరకు ఈఆంక్షలు కొనసాగుతాయని, ఎగ్జిట్ పోల్స్‌పై కూడా నిషేధం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికలనియమావళిని ఉల్లంఘించిన వారిపై నిబంధనలకు అనుగుణంగా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

### ఎన్నికల నిర్వహణకు
## పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి

**కలెక్టర్ ఆదర్శ్ సురభి పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లిన పోలింగ్ సిబ్బంది**

**వనపర్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** ఫిబ్రవరి 11న వనపర్తి జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లో నిర్వహించనున్న పోలింగ్‌లో ఓటర్లు తమ ఓటును ఖచ్చితంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కోరారు. మంగళవారం వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి నర్సింగాయపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, పెబ్బేరు మున్సిపాలిటీకి సంబంధించి ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాల, కొత్తకోట మున్సిపాలిటీకి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, అక్కడే ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ తో పాటు ఎన్నికల రోజు సాయంత్రం రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు సైతం పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పౌరులకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఓటరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రతి మున్సిపాలిటీ, పోలింగ్ కేంద్రంలో గట్టి పోలీస్ భద్రత ఏర్పాటుచేసినట్లు తెలిపారు. బుధవారం ఉదయాన్నే 7 గం.లకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5గం.లకు ముగుస్తుందని సాయంత్రం 5 గం.లలోపు పోలింగ్ కేంద్రంలో ఉన్న ప్రతి ఓటరుకు ఓటు వేసే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓటు వేయడానికి ఓటరు స్లిప్‌తో పాటు ఎన్నికల కమిషన్ గుర్తించిన 17రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒక గుర్తింపు కార్డు తప్పకుండా -మిగతా4లో..



డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

### ఎర్రగుట్ట చెక్‌పోస్ట్ వద్ద
## నగదు పట్టివేత



చెక్‌పోస్టు వద్ద నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

4


### కృష్ణానదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి
## నిర్మాణ స్థల పరిశీలన

- నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం

## అంతా గప్‌చుప్..



- పార్టీల ప్రలోభాలు.. నిశ్శబ్ధంగా పంపకాలు
- వార్డుల్లో ప్రచారాలకు బదులు..ఓటర్లకు పార్టీల నజరానాలు
- ఓటరు స్లిప్పుల పేరిట చీరలు,మద్యం,డబ్బుల పంపకాలు
- నజరానాల పేరిట ఓటర్లకు గాలం వేస్తున్న అభ్యర్థులు
- మున్సిపాలిటీ ఎన్నికలు నేడు

**భూత్పూర్,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచార హడావుడిలో ఓ అధ్యాయం ముగిసింది. నేడు(బుధవారం) మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. పోలింగ్ ఉదయం7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగే మున్సిపల్ ఎన్నికలకు ప్రచారాల గడువు సోమవారం సాయంత్రం ఐదుగంటలకు ముగియడంతో ఆయా పార్టీల అభ్యర్థులు,నాయకులు ఎన్నికల ఆర్భాటం,హడావుడికి స్వస్తిచెప్పి ఆయా వార్డుల్లో నిశ్శబ్ధ ప్రచార నిశ్శబ్ధ యుద్ధాలకు సిద్ధమయ్యారు. ఓటరు స్లిప్పుల పంపిణీ పేరిట విచ్చలవిడిగా డబ్బులు,మద్యం పంపిణీ చేస్తున్నారు. మహిళా ఓటర్లను ఆకర్శించేందుకు ఆయా పార్టీలు పత్యేకంగా చీరలు పంపిణీ చేస్తున్నారు. ఓటరు దేవుళ్లతో బేరసారాలు కుదుర్చుకునేందుకు తమ వంతు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు ఈ మున్సిపల్ ఎన్నికల్ని తమ ప్రిస్టేజ్ ఇష్యూగా తీసుకుని విజయం సాధించేందుకు ఖర్చు ఎంతైనా ఫర్వాలేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. సోమ, మంగళవారాలు పంపకాలకు శ్రీకారం చుట్టారు. ఒక్కో ఓటుకు రు.వెయ్యి నుంచి ఐదు వేల వరకు ఓటర్లకు ఇస్తున్నట్లు ఆయా పార్టీల సన్నిహితుల ద్వారా సమాచారం. గెలుపు కష్టమైన ఆయా వార్డుల్లో నయానో. భయానో ఓటరు దేవుళ్లను ప్రసన్నం చేసుకుని వారిని ప్రలోభాలకు గురిచేసి, ఎలాగైనా ఓటును సాధించుకోవాలని పలు పార్టీలు,అభ్యర్థులు తీవ్ర కృషి చేస్తున్నారు. అధికారులు,పోలీసులు,నిఘా నేత్రాల కళ్లు కప్పి రాత్రికి రాత్రే ఈ పంపిణీలకు శ్రీకారం చుడుతున్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే ఎన్నికల్లో అడ్డదారులో ఓటును దక్కించుకోవాలని చూసే అభ్యర్థులు,పార్టీ నేతలపై నిఘా అధికారులు,పోలీసులు గట్టి నిఘా పెట్టి అక్రమాలకు పాల్పడే వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాల్సిన అవసరమెంతైనా ఉందని పలువురు తమఅభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఐదు గంటల నుంచి బుధవారం తెల్లవారు జాము ఏడు గంటల వరకు ఓటును రాబట్టుకునేందుకు అభ్యర్థులు,పార్టీల నేతల విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

**ఓట్లను నోట్లు,చీరలు,**
**మద్యంతో కొనేస్తున్న పార్టీలు**

ప్రజాస్వామ్యంలో ఓటు విలువ ఇటు ఓటర్లు, అటు పార్టీల అభ్యర్థులకు తెలిసి రావడంలేదు. ఓటు విలువ,ఓటంటే కేవలం అభ్యర్థులిచ్చే డబ్బులు,చికెన్,ఓ సీసా మద్యం,ఓ చీర ఇస్తే చాలనుకుంటారు ఆయా పార్టీ అభ్యర్థులు. ఎవరైతే మాకేంటి,,ఎవరొస్తే మాకేంటి గెలిచిన వాళ్లదే మాపార్టీ అంటూ -మిగతా4లో..

### ఆరో వార్డు బిజెపి అభ్యర్థి
## ఎరుకలి మహాదేవప్ప ఆత్మహత్య

**అభ్యర్థి మరణంతో మక్తల్‌లో విషాద ఛాయలు**
**ఆరో వార్డు మున్సిపల్ ఎన్నిక వాయిదా**
**మక్తల్ మున్సిపాలిటీ రిటర్నింగ్ అధికారి**

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** మున్సిపల్ఎన్నికల్లో ఆరవవార్డు కౌన్సిలర్‌గా పోటీచేసిన బిజెపి అభ్యర్థి ఎరుకలి మహాదేవప్ప సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం తెల్లవారుజామున వెలుగులోకి వచ్చింది. బిజెపి అభ్యర్థి అయిన మహాదేవప్ప ఆకస్మిక మరణంతో మక్తల్‌లో విషాద ఛాయలు చోటుచేసుకున్నాయి. మరణానికి నిజానిర్ధారణలు తెలియాల్సి ఉంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు ఎస్టీలకు రిజర్వు కావడంతో ప్రధాన పార్టీలు ముగ్గురు సొంత అన్నదమ్ములనే రంగంలోకి దింపారు. ఇందులో భారతీయ జనతా పార్టీ నుండి మహదేవ్ (43), కాంగ్రెస్ నుంచి అతడి అన్న పోటీలో ఉండగా బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వారి తమ్ముడు నామినేషన్ ఉపసంహరణ రోజున పోటీ నుంచి తప్పుకున్నాడు. పోటీలో ఉన్న ఇద్దరు అన్నదమ్ములు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. కొందరు వ్యక్తులు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఒత్తిడికి లోనై మహాదేవప్ప మంగళవారం తెల్లవారుజామున తన ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందాడు. 6వ వార్డు ఎన్నిక ప్రస్తుతానికి వాయిదా పడినట్లు మక్తల్ మున్సిపాలిటీ రిటర్నింగ్ అధికారి శివయ్య ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఆత్మహత్య ఎందుకు చేసుకున్నాడు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



ఎరుకలి మహాదేవప్ప(ఫైల్)

## ప్రత్యర్థుల వేధింపులే మహాదేవప్ప మృతికి కారణం

**రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు**
**మృతుడి భార్య వాంగ్మూలం ఆధారంగానే**
**కేసు దర్యాప్తు చేపట్టాలి : ఎంపీ డీకె అరుణ**

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచిన ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యపై మృతుడి భార్యా స్టేట్‌మెంట్ ఆధారంగానే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రావు డిమాండ్ చేశారు. పోలీసులు రూపొందించిన ఎఫ్ఐఆర్ ను మార్చాలని డిమాండ్ చేశారు. పోలీసులు ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేయాలి తప్ప ముఖ్యమంత్రి, మంత్రి చెప్పిన విధంగా కాంగ్రెస్ కార్యకర్తల్లా పనిచేయవద్దని తెలియజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాటాడుతూ స్థానిక మంత్రి కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు పాల్పడడం వల్లే మానసికంగా కృంగి ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. మహదేవ్ కాంగ్రెస్ నాయకుల బెదిరింపుల వల్లే ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య సత్యమ్మ చెప్పడం జరిగిందని ఈ వార్త మీడియాలో వచ్చింది అన్నారు. మహదేవ్ గెలుపు ఖాయమని తేలిపోవడంతో అధికార పార్టీ నాయకులు జీర్ణించుకోలేక ఎరుకలి మహదేవ్‌ను బెదిరింపులకు పాల్పడడం బెదిరింపులకు వల్ల ఈ సంఘటన చోటుచేసుకుందన్నారు. నువ్వు గెలిచాక కూడా నీ అంత చూస్తామంటూ ఈ తెల్లవారుజామున బెదిరించడం వల్లే బిజెపి అభ్యర్థి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అని అన్నారు. ఇది దుర్మార్గపు చర్యగా రామచంద్రరావు అభివర్ణించారు. ఈ సంఘటనపై పార్లమెంటు సభ్యులు డీకే అరుణ ఎన్నికల కమిషన్‌తో మాట్లాడుతుందని హ్యూమన్ రైట్స్ కమిషన్ కూడా మక్తల్ రానున్నట్టు ఆమె తెలిపారు .సంఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మృతుడి భార్య స్టేట్మెంట్ ఆధారంగా కాకుండా తప్పుడు కంప్లైంట్ పై మృతుడి భార్య సంతకం తీసుకొని తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన స్థానిక సిఐ,ఎస్ఐ లను సస్పెండ్ చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు డిమాండ్ చేశారు. బిజెపి రాష్ట్రపార్టీ మృతుడికుటుంబానికి అండగా ఉంటుందని చెప్పారు. 10 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించనున్నట్లు రామచంద్రరావు ప్రకటించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, కొండయ్య ,కొత్త కాపు రతంగపాడు రెడ్డి ,శంకరొళ్ల, రవి శంకర్ రెడ్డి, స్థానిక నాయకులు ఎం.భాస్కర్, జి.బలరాం రెడ్డి, బి.రాజశేఖర్ రెడ్డి ,కర్ని స్వామి, కుర్వ హనుమంతు బి.లింగం దితరులు పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు రామచందర్ రావు, ఎంపీ డీకె అరుణ



మృతుడి కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న ఎంపి డికె అరుణ

### మహాదేవప్ప ఆత్మహత్యకు నాకు
## ఎలాంటి సంబంధం లేదు

**ఉన్నట్లు నిరూపిస్తే నేను దేనికైనా సిద్ధం**
**ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడం సరికాదు**
**క్రీడా ,పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మహదేవన్ ఆత్మహత్య అంశంలో మా పాత్ర ఏ మాత్రం ఉన్న ఎంతటి శిక్ష అనుభవించడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మక్తల్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అందరూ అభ్యర్థుల మాదిరిగానే మహదేవ్ బీజేపీ తరపున పోటీచేశారు. ఎవరిప్రచారం వాళ్ళు చేసుకుంటాం..ఎన్నికలు జరగడానికి ముందు అతను ఆత్మహత్య చేసుకోవడం అందరికీ బాధాకరమే. ఏ కారణం చేత అతను ఆత్మహత్య చేసుకున్నాడో తెలుసుకోకుండా ఎంపీ డీకే అరుణ,ఇతర బీజేపీనాయకులు మాపై ఆరోపణలు చేస్తున్నారు. నేను దేవుడిని నమ్ముతాను.. అతను పోటీ చేసింది మొదలు ఇప్పటివరకు నేను ఒకసారి ఫోన్ చేసి మాట్లాడినా అతడిని బెదిరించిన వారిని ఎంతటివారినైనా వదిలేవాడిని కాదని మంత్రి శ్రీహరి స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న మంత్రి వాకిటి శ్రీహరి

## ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల పరిశీలకులు లక్ష్మీబాయి



ఎన్నికల సామాగ్రి కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల పరిశీలకులు లక్ష్మీబాయి

**ఆత్మకూర్ ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి మున్సిపల్ ఎన్నికల్లో పాల్గొనే అధికారులు ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని వనపర్తి జిల్లా ఎన్నికల పరిశీలకులు జి లక్ష్మీబాయి అధికారులకు సూచించారు. మంగళవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని పరిశీలించి అధికారులను అడిగిపలు విషయాలు తెలుసుకున్నారు. ఎన్నికల విధుల్లో ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా విధి నిర్వహణ పట్ల అంకితభావంతో పని చేయాలని ఎందుకు సంబంధించి అధికారుల సహకారం ఎప్పటికప్పుడు పొందాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని 20 పోలింగ్ కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివిధ నిర్వహణ పట్ల అలసత్వం ప్రదర్శించిన పక్షంలో ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని ఆమె హెచ్చరించారు. అనంతరం పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ విధానంలో అధికారులు తీసుకుంటున్న చర్యలపట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ తాసిల్దార్ చాంద్ పాషా, ఆత్మకూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపాద, తదితరులతో పాటుగా పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు....

## జిపి కార్మికులకు పనిముట్లు అందజేత

**కోయిలకొండ ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కోయిలకొండ గ్రామపంచాయతీ లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మంగళ వారం గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్, ఉప సర్పంచ్ డి తిరుపతయ్య గౌడ్ లు పనిముట్లను అందజేశారు. పారిశుద్ధ్య కార్మికులకు చేతి బ్లౌజులు, సబ్బులు, నూనె తదితర పనిముట్లను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుద్ధ్య కార్మికులు ప్రతినిత్యం శ్రమించడం జరుగుతుందని అందుకోసం పనిముట్లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఏం రామస్వామి, పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




పనిముట్లు అందజేస్తున్న సర్పంచ్ సుజాత ఆనంద్

## గ్రామసభలో అభివృద్ధి పనులపై చర్చ

**ధన్వాడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** ధన్వాడ మండలంలోని యంనోనిపల్లి గ్రామంలోగ్రామ అభివృద్ధే లక్ష్యంగా మంగళవవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభను నిర్వహించారు. గ్రామంలో ఎక్కడెక్కడ ఏ పనులు చేపట్టాలన్న అంశాలపై గ్రామ సభలో విస్తృతంగా చర్చ జరిగింది. ప్రజల అవసరాలు, సమస్యలను నేరుగా తెలుసుకుని అభివృద్ధి పనుల ప్రణాళిక రూపొందించడమే ఈ గ్రామసభ ముఖ్య ఉద్దేశంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయ నాగేశ్వర్, ఉపసర్పంచ్ సిద్ధప్ప, పంచాయతీ సెక్రెటరీ, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామంలో మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. గ్రామసభలో వచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుని అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిస్తామని గ్రామ సర్పంచ్ తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.



గ్రామసభలో అభివృద్ధి పనులపై చర్చిస్తున్న దృశ్యం

## ఆర్థిక అక్షరాస్యత వారంపై అవగాహన

**దామరగిద్ద, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ గ్రామసభలో వార్షిక ఆర్థిక అక్షరాస్యత వారం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధికారిక బ్యాంకింగ్ వ్యవస్థలు, ఆర్థిక సేవల వినియోగాన్ని ప్రోత్సహించడం, అనధికారిక మరియు నమ్మదగని వనరులపై ఆధారపడటాన్ని నిరుత్సాహపరచడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. మోసాల ప్రాబల్యం, ముఖ్యంగా ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వినియోగదారుల రక్షణ చర్యలపై అవగాహన కలిగి ఉండాలని బ్యాంకు మేనేజర్ నోవ సూచించారు. డిజిటలైజేషన్ నేపథ్యంలో డిజిటల్ ఆర్థిక సేవలను సురక్షితంగా వినియోగించుకోవడం ద్వారా తమ డబ్బు, హక్కులను కాపాడుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికి రెడ్డి, ఉపసర్పంచ్ సత్యనారాయణ, గ్రామ సెక్రెటరీ తిరుపతి రెడ్డి, నీలి మాణిక్యప్ప, జీకే వెంకటప్ప, ఖాజామియా, బసిరెడ్డి, దస్తగిరి, వార్డు సభ్యులు అనురాధ, హనుమంతు, బాబు, వెంకప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.




అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## శివస్వాములకు అన్న ప్రసాదం కార్యక్రమం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** శ్రీ భక్త మార్కండేయ శివాలయ ఆవరణలో శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్తున్న శివ స్వాములకు పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా అన్నదానం, ఫల దానం ఏర్పాటు చేశారు. పద్మశాలి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని శివునికి అభిషేకం ప్రత్యేక పూజలు, శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షురాలు ఆ దాసుపత్రి శకుంతల మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుంచి శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోట కిషోర్, దాసుపత్రి శకుంతల, వనం గీత, గుర్రం హైమావతి, చిలువేరు ధనరాజ్, దాసు శ్రీనివాసులు, పులిజాల కళ్యాణి, గంజి నిర్మల, కోట ప్రశాంతి, ఇమ్మడి రాజేశ్వరి, క్యామ తిరుపతమ్మ, కుకుడాల నారాయణమ్మ,వనం శ్రీదేవి, కర్నాటి బాలమణి, ఎల్లికంటి సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



అన్నప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## భూత్పూర్‌లో కొనసాగుతున్న మునిరంగస్వామి బ్రహ్మోత్సవాలు

**- జాతరలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు,శ్రీకృష్ణరాయభార నాటకం**

**భూత్పూర్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** పట్టణ కేంద్రంలో వెలసిన మహిమాన్విత శ్రీశ్రీశ్రీ మునిరంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గడిచిన ఐదురోజులుగా ఘనంగా కొనసాగుతున్నాయి.భక్తుల సౌకర్యార్థం శ్రీబ్రహ్మానంద ఆర్య నాటక అకాడెమి చైర్మన్,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి మురళిధర్‌గౌడ్(టీఎం గౌడ్),దంపతులు గడిచిన ఏడేళ్లుగా జాతరకు వచ్చే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. జాతర ఐదో రోజు సోమవారం రాత్రి భక్తుల వినోదం,ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు 'శ్రీకృష్ణరాయభారం పద్యనాటకాన్ని ఎంతో అద్భుతంగా ప్రదర్శించారు.ఇందులో దుర్యోధనుడిగా కాంగ్రెస్ నాయకుడు,ఆలయ సాంస్కృతిక కార్యక్రమాల ఇంచార్జ్ బోరింగ్ నర్సింయులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు.దుర్యోధనుడి పాత్రలో బోరింగ్ జీవించారు.



జాతర భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

## ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన భద్రత

- ఎన్నికల విధులలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- ఎన్నికల ప్రవర్తన నియమావళిని అతిక్రమిస్తే కఠినంగా వ్యవహరిస్తాం
- అధికారులు, సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిన డిఎస్పీ వెంకటేశ్వరావు




బందోబస్తు పై పోలీసులకు దిశా నిర్దేశం చేస్తున్న డిఎస్పి

**వనపర్తి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పరిధిలో జరుగుతున్న వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా, నిస్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు తెలిపారు. మంగళవారం రోజు జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో మున్సిపల్ ఎన్నికల బందోబస్తు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్ల వద్ద శాంతిభద్రతలు పటిష్టంగా ఉండేలా క్రమశిక్షణతో పనిచేయాలని డిఎస్పీ ఆదేశించారు. ఉదయం ప్రారంభం నుంచే ప్రతి పోలీసు సిబ్బంది తమ డ్యూటీ పోస్టులకు చేరుకుని, ఓటర్లు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో గుంపులు గుమికూడడం పూర్తిగా నిషేధించబడిందని, అనుమానాస్పద వ్యక్తులు లేదా చర్యలు గమనిస్తే వెంటనే స్పందించాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు పికెటింగ్, స్ట్రైకింగ్ ఫోరులు, వీడియో రికార్డింగ్ వంటి ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతంలో ప్రచార సామగ్రి, పార్టీ చిహ్నాలు, మొబైల్ ఫోన్లు తీసుకురావడం అనుమతించబడదని స్పష్టం చేశారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక క్యూలైన్‌లను ఏర్పాటు చేయాలని ఎన్నికల సమయంలో ఉద్రిక్తత సృష్టించడం, గుంపులు గుమికూడడం, ఓటర్లపై ఒత్తిడి చేయడం వంటి చర్యలు జరుగుతే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.మద్యం, డబ్బుల పంపిణీ చేసినా, ఎన్నికల ప్రశాంతతకు భంగం కలిగించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ హెచ్చరించారు. సోషల్ మీడియాలో, ఇతర ప్రసార మాద్యమాలలో వ్యక్తులను గాని, రాజకీయ పార్టీలను గాని కించపరిచేలా తప్పుడు ప్రచారాలు చేసినా అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ,రత్నం, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్,వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, హృషికేష్ ఎన్నికల విధులకు వెళుతున్న అధికారులు ఎస్సైలు ఏఎస్సైలు, హెడ్ కానిస్టేబుళ్లు, మహిళ కానిస్టేబుళ్ళు, హోంగార్డు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రైతులకు కేవైసీ వినియోగం పట్ల అవగాహన

**ఆత్మకూర్ ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని సింగిల్ విండో పరిధిలోగల రైతులకు కేవైసీ వినియోగం పట్ల మంగళవారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూర్ డిసిసిబి మేనేజర్ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2026. 27. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా రైతులకు ఈ కేవైసీ విధానం పట్ల రిజర్వు బ్యాంకు నిబంధనల మేరకు అవగాహన కల్పిస్తున్నట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రతి ఒక్కరూ రైతులు మరియు డిసిసిబి బ్యాంకు పరిధిలోగల కస్టమర్లు ఈ కేవైసీ విధానం ద్వారానే ఆర్థిక లావాదేవీలు నిర్వహించేందుకు ప్రభుత్వం సూచిస్తున్న నేపథ్యంలో తమకు అందుబాటులో ఉన్న కేంద్రాల్లో తక్షణమే కేవైసీ నమోదు చేసుకోవాలని లేని పక్షంలో ఆర్థిక లావాదేవీల ఏర్పాటు ఇబ్బందికరంగా మారుతుందని ఆయన అన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను ఈ నెల 9వ తేదీ నుండి 13వ తేదీ వరకు కొనసాగిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అవగాహన కార్యక్రమాల ద్వారా కేవైసీ నిబంధనలు ఆచరించేలా చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాబోయే కాలంలో కేవైసీ విధానం మూలంగానే బ్యాంకింగ్ లావాదేవీలు సురక్షి తంగా కొనసాగాలని ప్రధాన ఉద్దేశంతో రిజర్వు బ్యాంకు నిబంధనలు రూపొందించాయని అందుకు అనుగుణంగానే ఆత్మకు డిసిసిబి పరిధిలోగల ఆత్మకూరు మరియు రేచింతల సింగిల్ విండో పరిధిలో గల రైతులకు కస్టమర్లకు అవగాహన కల్పిస్తున్న ట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ వ్యవసా య సహకార సంఘం కార్యదర్శి నరేష్ డిసిసిబి బ్యాంక్ అధికారులు రఘు తదితరులతో పాటుగా పలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిసిసిబి మేనేజర్ ప్రవీణ్ కుమార్

### మున్సిపల్ ఎన్నికల్లో అవాంఛనీయ ఘటనలకు

## పోలీసులే బాధ్యత వహించాలి : ఎస్ రాజేందర్‌రెడ్డి

**నారాయణపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** నారాయణపేట మున్సిపల్ ఎన్నికల్లో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన కౌన్సిలర్ల ద్వారానే చైర్మన్ ఎన్నిక జరగాలని, కానీ దీనికి విరుద్ధంగా ఏ పదవి లేని ఓ వ్యక్తి చైర్‌పర్సన్ పదవిని రూ.5 కోట్లకు అమ్ముకున్నట్లు పట్టణంలో జోరుగా ప్రచారం జరుగుతోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ఆరోపించారు. నారాయణపేటలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్లు స్వేచ్ఛగా, ప్రజాస్వామ్యహితంగా ఓటు వినియోగించుకునేలా జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులు కల్పించడం జిల్లా యంత్రాంగ బాధ్యత అని అన్నారు. నారాయణపేట జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగరేయడం ఖాయమని, జిల్లాలో కారు జోరు ఎక్కడా తగ్గలేదని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులే బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు గత వారం రోజులుగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పట్టణంలో సుమారు 75 శాతం ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఓట్లను అభ్యర్థించినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం మక్తల్‌లో బీజేపీ అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని, అధికార పార్టీ భయభ్రాంతులకు గురి చేయడమే ఇందుకు కారణమని ఆయన భార్య చేసిన ఆరోపణలను ఈ సందర్భంగా ప్రస్తావించారు పేట మున్సిపల్ ఎన్నికల్లో ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగితే పోలీసులే పూర్తి బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. అధికార పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో అత్యంత దుర్మార్గంగా వ్యవహరించడం సరికాదన్నారు. రాజ్యాంగబద్ధంగా మున్సిపల్ చైర్మన్‌ను ఎలా ఎన్నుకోవాలో తెలియని పరిస్థితి కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో నెలకొందని విమర్శించారు. రాజ్యాంగం తెలియకపోతే తెలుసుకొని ప్రవర్తించాలని సూచించారు అధికార పార్టీలో ఏ పదవిలో లేకుండానే ప్రజలకు హామీలు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తూ, అలాంటి వ్యక్తులను ప్రజలు, ఓటర్లు నమ్మవద్దని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనగామ మాజీ ఎమ్మెల్యే ఎన్నికల అబ్జర్వర్, ముత్తిరెడ్డి, మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సాగర్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్. రాజేందర్ రెడ్డి

## కేవైసీ,బీమా, సైబర్ నేరాలపై అవగాహన

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ బీమా చేసుకొని కుటుంబానికి ఆర్థిక భరోసాగా నిలవాలని సర్పంచ్ శివకుమార్ ,యూనియన్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ రాకేష్‌లు తెలిపారు. మంగళవారం పర్దీపూర్ గ్రామంలో ఎల్ ఎఫ్ఎల్ ఆధ్వర్యంలో ఈ కేవైసీ,బీమా, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బ్యాంకులో ఖాతా తెరిచిన ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని వారు సూచించారు. మీ ఖాతాకు ఈ కేవైసీ చేసుకుంటేనే ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులవుతారన్నారు. 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల పైగా ఉన్న ప్రతి ఒక్కరూ బీమా చేసుకొని ఉండాలన్నారు. భీమా చేసుకున్న వ్యక్తి ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకుండా భీమాతో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందుతుందన్నారు. బ్యాంకులో ఖాతా తెరిచిన ప్రతి ఖాతాదారుడు భీమాపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ నేరాలపై అవగాహన తప్పనిసరన్నారు. మీ స్మార్ట్ ఫోన్లకు అపరిచితుల నుంచి వచ్చే కాల్స్ పై జాగ్రత్తగా ఉండాలన్నారు. నేటి యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ రంజిత్ ,తిరుపతమ్మ, కేశవులు గ్రామస్తులు పాల్గొన్నారు.



ఈ కేవైసీ పత్రాలతో సర్పంచ్ బ్యాంక్ అధికారి గ్రామస్తులు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ఎర్రవల్లి, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** ఎర్రవల్లి మండల కేంద్రంలో సోమవారం రాత్రి ఉప్పరి పెద్ద హనుమంతు కుమారుడు ఉప్పరి రామాంజనేయులు (34) ఎన్ హెచ్ 44 రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది గమనించిన గ్రామస్తులు వెంటనే కర్నూలు ప్రభుత్వా ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో మృత్యువు వాతపడ్డాడు అని గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కూతుళ్ల ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ అనితకృష్ణసాగర్,మాజీ సర్పంచ్ జోగులరవి వేరువేరుగా కర్నూలు ప్రభుత్వ ఆసు పత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చడం జరిగింది.

## అంగన్‌వాడి సిబ్బంది సమయపాలన పాటించాలి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు డా. చిక్కుడు వంశీకృష్ణ



అంగన్‌వాడి కేంద్రాలపై సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** అంగన్‌వాడి కార్యకర్తలు, సిబ్బంది సమయపాలన పాటించాలని, ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం పంపిణీలో పారదర్శకత లోపించకూడదని టి పిసిసి అధ్యక్షుడు,అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మంగళవారం అచ్చంపేట, బల్మూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్లు, సిడిపిఓలకు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అంగన్‌వాడి కేంద్రాలు కీలకమని, క్షేత్రస్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదగడానికి అంగన్‌వాడి కేంద్రాలు ఎంతో దోహద పడతాయని ఆయన పేర్కొన్నారు. అంగన్‌వాడి సిడిపిఓలు, సూపర్‌వైజర్ లు, అంగన్‌వాడి కేంద్రాలు సజావుగా కొనసాగేందుకు కృషి చేయాలని పలు అంశాలపై చర్చించారు. ఈ సమీక్ష సమావేశంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా.వంశీకృష్ణ,సిడిపిఓలు లక్ష్మి, దమయంతి, సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవనానికి భూమి పూజ

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** మండలంలోని సీతారాంపేట్, గోప్య నాయక్ తండాలో మంగళవారం మహిళా మండల భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. వికసిత్ భారత్ జి రాంజీ పథకం ద్వారా ఒక్కొక్క భవనానికి రూ.10 లక్షలు మంజూరైనట్లు ఎంపీడీవో లక్ష్మి నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారాంపేట్ గ్రామ సర్పంచ్ హుస్సేన్ బి, ఉపసర్పంచ్ మైబు, గోపియా నాయక్ తండ సర్పంచ్ రాముల నాయక్, పంచాయతీ కార్యదర్శులు నవీన్ కుమార్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాయకులు ఖాజా, హసన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలో అభివృద్ధి పనులపై చర్చ

**దామరగిద్ద, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :** దామరగిద్ద మండల కేంద్రంలో గ్రామ అభివృద్ధే లక్ష్యంగా మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై గ్రామసభలో విస్తృతంగా చర్చ జరిగింది. ప్రజల అవసరాలు, సమస్యలను నేరుగా తెలుసుకుని అభివృద్ధి పనుల ప్రణాళిక రూపొందించడమే ఈ గ్రామసభ ముఖ్య ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పరిశుభ్రత తదితర అంశాలపై గ్రామస్థులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామసభలో వచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుని అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిస్తామని గ్రామ సర్పంచ్ కనికి రెడ్డి తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో జయశంకర్, ఉపసర్పంచ్ సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఓ.బి. సెలబ్రేషన్ ఉత్సవాలు జరుపుకున్న బ్యాంకు అధికారులు

**వీపనగండ్ల ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ స్థాపించి నేటికీ 90 సంవత్సరాలు కావడంతో ఆ బ్యాంకు సిబ్బంది సెలబ్రేషన్ ఉత్సవాలు జరుపుకున్నారు ఇందులో భాగంగానే తూముకుంట దగడపల్లి గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు వీపనగండ్ల బ్యాంకు మేనేజర్ రఘునందన్ గుప్తా మరియు స్టాఫ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు ఆయన బ్యాంకులో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు వ్యవస్థాపకుడు చిదంబరం చటర్జీ ఫోటోకు దండలు వేసి గుర్తు చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఏర్పడి 90 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఈ సెలబ్రేషన్ ఉత్సవాలు జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా వీపనగండ్ల మండల కేంద్రంలో గత 43 సంవత్సరాల కిందట ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ఐఓబి ఏర్పడడం జరిగిందని ఆయన తెలిపారు. 43 సంవత్సరాల క్రితం జీరో అకౌంట్ గా ఉన్న బ్యాంకు 100 కోట్లకు టర్నవారు కావడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంకా కరెంటు అకౌంట్స్ గాని ఎస్బిఐ అకౌంట్స్ గాని దాదాపు 25 వేలకు పైగా ఓపెన్ చేసి బ్యాంకు ఖాతాదారులుగా ఉన్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా రైతులకు వ్యవసాయ రుణాలు కానీ బిజినెస్ రుణాలు గాని బంగారం తాకట్టు పెట్టుకొని రుణాలు ఇవ్వడం గానీ ఈ మధ్యకాలంలో ముందంజలో బ్యాంకు ఉందని ఆయన తెలిపారు. ఇటీవలనే బంగారు రుణాలు ఎక్కువగా ఇవ్వడం వల్ల బ్యాంకుకు హెడ్ ఆఫీస్ నుంచి గుర్తింపు వచ్చిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ను వీపనగండ్ల గోవర్ధనగిరి గోపాల్ దీన్నే రంగవరం వెలగొండ మియాపురం అమ్మాయి పల్లి దగడపల్లి గ్రామాలు అనుసంధానంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ గ్రామాల ప్రజలు బ్యాంకుకు సహకరిస్తే ఇంకా పెద్ద మొత్తంలో బ్యాంకు మంచి ప్రాపర్టీ లో ఉంటుందని ప్రజలకు ఎక్కువ సేవలు చేయడానికి ముందుకు వస్తుందని ఆయన ఈ సందర్భంగా ప్రజలను రైతులను ఖాతాదారులను కోరారు పెండింగులో ఉన్న రుణాలను కూడా తక్షణమే బ్యాంకు చెల్లించి సహకరించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది వై శ్రీనివాసులు మధు కుమార్ రామకృష్ణ సంతోష్ కుమార్ శివకుమార్ స్వీపర్ గోపాల మల్లయ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన ఐఓబి మేనేజర్

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేయాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
- పోలింగ్ సామగ్రిని పక్కాగా అందించాలి
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

**దేవరకద్ర, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం దేవరకద్ర లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర సందర్శించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించు కోవాలని కలెక్టర్ సూచించారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికా రులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలోతప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే ఆర్వో, స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తేవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలోఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు అందుబాటులో ఉండాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు. అనవసర తప్పిదాలకు తావిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎంతో అప్రమత్తతో ఎన్నికల విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలోస్థానికసంస్థల అదనపుకలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్‌డిఓ నవీన్, మున్సిపల్ కమిషనర్లు, దేవరకద్ర మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసి ల్దార్ దీపికరెడ్డి, ఈఓ సీతానాయక్, అధికారులు పాల్గొన్నారు.



ఎన్నికల సామగ్రిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## ఎన్నికల సామగ్రితో తరలిన సిబ్బంది

**దేవరకద్ర, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసిన అధికారులు మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రిని మంగళవారం అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర మున్సిపాలిటీ పోలింగ్ స్థానాలు 5, ఇందులో పోలింగ్ బూతులు 23, మొత్తం 12 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఆర్ఓ, ఏఆర్వోలు, పోలింగ్ అధికారులు, పోలింగ్ సామాగ్రిని తీసుకొని పోలింగ్ బూత్‌లకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసిల్దార్ దీపికా రెడ్డి, ఈవో సీతానాయక్, దేవరకద్ర ఎస్సై నాగన్న, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




ఎన్నికల సామగ్రితో వెళ్తున్న సిబ్బంది

## మున్సిపల్ ఎన్నికల కోసం 900 మంది పోలింగ్ సిబ్బంది నియామకం

**నారాయణపేట, ఫిబ్రవరి 10ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో 2026 సంవత్సరానికి నిర్వహించనున్న మునిసిపల్ ఎన్నికల కోసం అధికారులు విస్తృత ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల పరిధిలో మొత్తం 72 వార్డులు ఉండగా, ఎన్నికలనిర్వహణ కోసం149 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల విధులు సజావుగా సాగేందుకు 20 శాతం అదనపు సిబ్బందితో కలిపి మొత్తం 900 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు అధికారులు తెలిపారు. పేట మునిసిపాలిటీలో 24 వార్డులు ఉండగా, 56పోలింగ్ కేంద్రాలకు గాను 338 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించారు. ఇక్కడ మొత్తం జనాభా 41,539 కాగా 35,460మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 17,244 మంది పురుషులు, 18,216 మంది మహిళలు ఉన్నారు. ఈ మునిసిపాలిటీలో 56 పోలింగ్ స్టేషన్లు, 150 బ్యాలట్ బాక్స్‌లు ఏర్పాటుచేయనున్నారు. కోస్గి మునిసిపాలిటీలో 16వార్డులు ఉన్నాయి. జనాభా 21,318 కాగా మొత్తం ఓటర్లు 20,248 మంది ఉన్నారు. వీరిలో 10,028 మంది పురుషులు, 10,219 మంది మహిళలు, ఒకరు ఇతరులు. ఇక్కడ 34 పోలింగ్ కేంద్రాలకు 205 మంది పోలింగ్ సిబ్బందిని నియమించగా, 34 పోలింగ్ స్టేషన్లు మరియు 82బ్యాలట్ బాక్స్‌లు సిద్ధంచేశారు. మక్తల్ మునిసిపాలిటీలో కూడా 16 వార్డులు ఉండగా, జనాభా 21,724. మొత్తం ఓటర్లు 23,345 మంది. వీరిలో 11,407 మంది పురుషులు, 11,938 మంది మహిళలుఉన్నారు. 38 పోలింగ్ కేంద్రాలకు గాను 229 మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించగా, 38 పోలింగ్ స్టేషన్లు, 91బ్యాలట్ బాక్స్‌లు ఏర్పాటు చేస్తున్నారు. మద్దూర్‌మునిసిపాలిటీలో 16వార్డులు ఉండగా జనాభా 13,526. మొత్తం ఓటర్లు 12,701 మంది ఉన్నారు. వీరిలో 6,171 మంది పురుషులు, 6,530 మంది మహిళలు ఉన్నారు. ఇక్కడ 21 పోలింగ్ కేంద్రాలకు 128 మంది పోలింగ్ సిబ్బందిని నియమించి, 21పోలింగ్ స్టేషన్లు50 బ్యాలట్ బాక్స్‌లు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రిసైడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్‌తో పాటు ఇతర పోలింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా అధికారులు తెలిపారు.

## వెల్టూరులో హెల్త్ క్యాంప్

**ఉప్పునుంతల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:** మన గ్రామంలో మంగళవారం హెల్త్ క్యాంప్‌ను గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్ గారు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి ఉమ శంకర్, జంగయ్య, హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతోజు వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, ఉప్పరి మల్లయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతల సర్పంచుకు సన్మానం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో సర్పంచుగా ఎన్నికైన చింత గాళ్ళ శ్రీనివాసులు ను మంగళవారం ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శానమోని శ్రీశైలం, తాండ్ర రవీ, మాదనాగుల మాధవయ్య, నరసింహా, మహేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్‌రావు జన్మదిన వేడుకలు

**దేవరకద్ర, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కిషన్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం దేవరకద్ర మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సోదరుడు జి.భాస్కర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలోకిషన్‌రావుకు శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్లసర్పంచ్ నరేష్ కుమార్ నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర మున్సిపల్ ఎన్నికలకు భారీ బందోబస్తు




మాట్లాడుతున్న ఏఎస్పీ ఎస్.బి.రత్నం

**దేవరకద్ర, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** రేపు జరగబోయే దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఏఎస్పి ఎన్.బి. రత్నం అన్నారు. దేవరకద్ర పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 05 మంది సీఐలు, 06 మంది ఎస్ఐలు, 80 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశామని ఏఎస్పి రత్నం అన్నారు. దేవరకద్ర మున్సిపాలిటీ పోలింగ్ స్థానాలు 5, ఇందులో పోలింగ్ బూతులు 23, మొత్తం 12 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయన్నారు. మూడు సమస్యాత్మక కేంద్రాలుగా చౌదర్పల్లి, బలుసుపల్లి, దేవరకద్ర జూనియర్ కాలేజ్‌లను గుర్తించామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాము. కావున ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమణ రెడ్డి, ఎస్సై నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్



ఉప్పునుంతల పిఎం శ్రీ ఉన్నత పాఠశాల సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** ఈ సంవత్సరం జరగనున్న వార్షిక పరీక్షల్లో పదో తరగతి విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో పాఠశాలఉపాధ్యాయులతో జిల్లా విద్యాశాఖ అధికారి కొంతసేపు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, కాంప్లెక్స్ హెచ్ఎం, జిల్లా గెజిటెడ్ హెచ్ఎంల సంఘంఅధ్యక్షుడు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, నీలంశ్రీధర్, పోకల సతీష్ కుమార్, వీరోజు రాజు, శ్రీనివాసులు, శ్యాంసుందర్ గౌడ్, అజ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను జయప్రదం చేద్దాం



రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** కార్మిక, ఉద్యోగ, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12నజరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదంచేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని శ్రేయ అపార్ట్మెంట్లో మధ్యతరగతి ఉద్యోగుల రౌండ్ టేబుల్ సమావేశం ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పి. తిరుమలరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రమాదకరమైన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ఉపాధి కూలీలకు వరమైన ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యపరిచే విబిజీ రాంజీ చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేసారు. ఇన్సూరెన్స్ రంగంలో విదేశీ పెట్టుబడులను 100 ఆహ్వానించడం నిలిపివేయాలని, రైతాంగానికి వ్యతిరేకమైన మోటార్లకు మీటర్లు పెట్టే విద్యుత్తు చట్ట సవరణను వెనక్కి తీసుకోవాలని, విదేశీ బహుళ జాతి కంపెనీలకు లాభాలు చేకూర్చే, రైతులను దివాలా తీసే రైతులను దివాలా తీసే రైతు విత్తన సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. సమావేశంలో పలు తీర్మానాలు చేసారు. 12న ఉదయం 10 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి మహా ప్రదర్శన జరుగుతుందని కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు ప్రజాతంత్ర వాదులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ వి. రాజేశ్వర్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కలమంద రామదాసు, తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎన్. కిష్టయ్య, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి వి.విజయవర్ధన్ రాజు, తెలంగాణగ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రవికుమార్, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీకృష్ణయ్య, సిఐటియు సీనియర్ నాయకులు కిల్లెగోపాల్, మునిసిపల్ యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కమరలి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, తెలంగాణ కోఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, కర్ణాకర్ గౌడ్, శ్రీనివాసులు, ప్రశాంత్, సత్యనారాయణ, శేఖర్ పాల్గొన్నారు.

## దామరగిద్ద గురుకులంలో వార్షికోత్సవం, వీడ్కోలు సభ



**దామరగిద్ద, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, దామరగిద్ద-సింగారం గేటు వద్ద మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసులు అధ్యక్షతన వార్షిక దినోత్సవం పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శిక్షణ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. అదేవిధంగా జోనల్ ఆఫీసర్ విద్యులత మాట్లాడుతూ దామరగిద్ద గురుకుల పాఠశాల విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రతిభ చాటడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ నాగమణి మాల, దామరగిద్ద సర్పంచ్ అద్దన్ కనికిరెడ్డి, సింగారం సర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదించారు.

## మున్సిపల్ ఎన్నికలకు పటిష్టమైన భద్రత

- పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తి రక్షణ
- 163 బిఎన్ఎస్ఎస్ అమలు
- అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పర్యవేక్షణ
- వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి



**వనపర్తి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని 5 మున్సి పాలిటీలలో ఎన్నికలు జరగనున్నాయని, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అత్యంత పటిష్టమైన భద్రత ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పి సునిత రెడ్డి తెలిపారు. అదనపు ఎస్పీ, డిస్పీలు ప్రత్యేక పోలీసు బృందాలు అప్రమత్తంగా పని చేస్తున్నాయని ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛయుత ఓటు హక్కును సద్వినియోగం చేసుకో వాలని జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలని, ఆయా మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుంది ఆమె అన్నారు. 5 మున్సిపాలిటీలలో 80 వార్డులకు గానూ 191 కేంద్రాలు, జరుగనున్నాయని అన్నారు. ఇందులో 67సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్ గుర్తించి ప్రత్యేకంగా ఏర్పాటుచేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యతని విధుల్లో ఉన్న సిబ్బంది ప్రతి నిమిషం జిల్లావ్యాప్తంగా పోలీసుల కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా 1000 మంది పోలీసు సిబ్బందితో భారీ బందో బస్తు ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పూర్తి రక్షణతో పాటు 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) ను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ రోజు ఎన్నికల సరళికై జిల్లాపోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఎలక్షన్ సెల్ ద్వారా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘాబృందాలు, మొబైల్ పెట్రోలింగ్, చెక్‌పోస్టులు నిరంతరం పనిచేస్తున్నాయి, శాంతియుత ఎన్నికలుభద్రమైన ప్రజాస్వామ్యం లక్ష్యంగా పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఓటర్ల మనసు గెలిచి ఎన్నికల బరిలో గెలవాలి అన్నారు అంతేకానీ ఉచితాలు, బహుమతులు, డబ్బు మద్యం లాంటి వాటితో ఓటర్లను ప్రలోభాలకు గురిచెయొద్దని, అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడినా, సమస్యలు సృష్టించేఅవకాశం ఉన్న వ్యక్తులను గుర్తించి, 123 కేసులు నమోదు చేసి, 432 మందిని సత్ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలను ప్రభావితం చేసే మద్యం అక్రమ రావాణాపై జిల్లాలో విలువైన 425 లీటర్ల మద్యం సీజ్ చేశాం అన్నారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చర్యలు

- కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు అంచెల భద్రత
- నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన ఎస్పీ



పోలింగ్ కేంద్రాలు స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ డా. వినీత్

**నారాయణపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలోనారాయణపేట జిల్లాలో 163, 144 సెక్షన్ అమలులో ఉన్నాయని అలాగే సమస్యాత్మక కేంద్రంలోని జంగిడి గడ్డ కాలనీ, 11వ వార్డు, శివాజీ నగర్‌లోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డా.వినీత్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి భద్రతాపరమైన కీలక సూచనలు చేశారు. పోలింగ్‌రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్ర పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, గుంపులపై నిరంతర నిఘా ఉంచాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్లు భయాందోళనలకు గురికాకుండా క్యూలైన్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరచేందుకు నాలుగు మున్సిపాలిటీల వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు అంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. కోస్గి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, మద్దూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటల సీసీ కెమెరాల నిఘా, ఆర్మ్డ్ ఫోర్స్, బయట సివిల్ పోలీస్‌బలగాలతో పటిష్ట బందోబస్తుఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బ్యాలెట్ బాక్స్‌ల డిస్ట్రిబ్యూషన్ నుంచి స్ట్రాంగ్ రూమ్‌లకు తరలింపు, భద్రపరచడం, కౌంటింగ్ వరకు ప్రతి దశలోపూర్తి అప్రమత్తత పాటించాలనితెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి, ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తుందని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకటేశ్వర్లు, నరేష్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య సిబ్బంది నిబద్ధతతో పని చేయాలి

- ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. బి రవీంద్ర నాయక్




మాట్లాడుతున్న ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. బి.రవీంద్ర నాయక్

**బిజినేపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రతి ఒక్కరూ నిబద్ధత తో పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. బి.రవీంద్ర నాయక్ నాగర్ కర్నూల్ జిల్లా వైద్యాధికారులకు ఇతర సిబ్బందికి సూచించారు. మంగళవారంమండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న సేవలను, రికార్డులను తనిఖీ చేసి, సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం జిల్లాలో అమలుపరుస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైనా మాతా శిశుసంరక్షణ, టీకా కరణ, సాంక్రమింక, అసాంక్రమిక వ్యాధుల, క్షయ, కుష్టు తదితర కార్యక్రమాల పర్ఫామెన్స్ ఇండికేటర్స్‌ని సమీక్షించారు. క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పర్యవేక్షణ సిబ్బంది, వైద్య వైద్యాధికారులు ప్రతిఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని వివరించారు. తదనంతరం భ్రూణహత్యలను ఆపండి ఆడపిల్లను సంరక్షించండి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) పి. అమరేందర్, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. కె.రవి కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓలు డా. భరత్ కుమార్‌రెడ్డి, డా. తారా సింగ్, డా. భీమా నాయక్, ప్రోగ్రాం అధికారులు డా. లక్ష్మణ్, డా. సురేష్ కుమార్, డా. ప్రదీప్, ఉపజిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాలచారి, డిపిఓ రేణయ్య, ఎపీడమియాలజిస్ట్ ప్రవల్లిక, డిపిఎంఓలు సుకుమార్‌రెడ్డి, మధుమోహన డిడిఎంలు సందీప్, నవీన, అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారులు విజయ్ కుమార్, కొత్ర నిరంజన్, విజయ్, మల్లేష్, శివకుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ప్రెస్ క్లబ్ సభ్యులకు ఘన సన్మానం



ప్రెస్‌క్లబ్ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మంగళవారం శ్రీ శ్రీ రంగనాయక స్వామి దేవాలయం నందు శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులను సాహితీ కళావేదిక కళాకారులు శాలువలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సాహితీ కళావేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో జరిగే మంచి చెడు అంశాలను ప్రజలకు తెలియజేయడంలో జర్నలిస్టుల పాత్ర చాలా అమూల్యమైనదని అన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రిక రంగం నాలుగవ స్తంభంగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర వహిస్తుందన్నారు. అలాంటి బాధ్యతాయుతమైన పాత్ర పోషిస్తున్న ప్రెస్ క్లబ్ సభ్యులను సన్మానించడం చాలా గర్వకారణమని తెలిపారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ కళాకారులు సాహితీవేత్తలు జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా నిలవడం ఆనందకరమన్నారు. భవిష్యత్తులో సమాజా హిత కార్యక్రమాల్లో సాహితీ కళావేదికతో కలిసి పని చేస్తామని తెలిపారు. అనంతరం సాహితీ కళ వేదిక కళాకారులు జర్నలిస్టుల ఆధ్వర్యంలో శిలవు నీవే శిల్పివి నీవే పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కవి జనజ్వాల, సినారె అవార్డు గ్రహీత సత్తార్ వ్యాఖ్యాత బైరోజు చంద్రశేఖర్, బాలస్వామి, స్వామి, రాములు, ఉపసర్పంచ్ కళ్యాణి, కారి ఖాజా, మాజీ వార్డు సభ్యులు సంపత్ నాయుడు, జర్నలిస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

## ఎన్నికల అధికారులు ఉన్నారా..

- వ్యవస్థను పోలీసులే నడిపిస్తున్నారు
- అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న అధికారులపై ఈసీకి ఫిర్యాదు
- ఆధార్లతో సహా పంపించాం..
- మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** అటు రాష్ట్రంలో ఇటు పాలమూరులో అసలు ఎన్నికల అధికారులు ఉన్నారా, ఎన్నికల నియమావళి నిబంధనలు పాటించని వారిపై ఎక్కడైనా చర్యలు తీసుకుంటున్నారా అంటూ మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలు నిస్పక్షపాతంగా సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు రాజ్యాంగం లో నియమావళి ఉందని, ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన వెంటనే ఎన్నికల కమిషన్ పరిధిలో అధికారులు పని చేయాలి. రాష్ట్రంలో కానీ.. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆపరిస్థితి కనిపిస్తలేదన్నారు. పోలీస్ అధికారులే మొత్తం నడుపుతున్నారన్నారు. తెలంగాణ పోలీస్ అంటేనే దేశంలో మంచి పేరు ఉంది.. కొందరుఅధికారుల తీరుతో చెడ్డపేరు వస్తుందని పేర్కొన్నారు. పోస్టింగ్..డబ్బుల కోసం కొందరు అధికారులు పోలీస్ వ్యవస్థకు చెడ్డపేరు తీసుకువస్తున్నారని ఆరోపించారు. నామినేషన్ వేయడానికి వెళ్లే అధికార పార్టీ వెంబడి ఎంతమంది ఉన్నా పట్టించుకోరని బిఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్ వేస్తే మాత్రం ముగ్గురినే లోపలికి అనుమతిస్తున్నారని ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు. నామినేషన్ విత్‌డ్రా చేసుకోమనిఒత్తిళ్లు తెచ్చారు. వేధింపులు భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి జిలాల్లో ఉందని, ముఖ్యమంత్రి సొంత జిల్లా లో ఈ పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులు స్వేచ్ఛగా ఓటు వేసే పరిస్థితి మహబూబ్‌నగర్‌లో లేదు. పోలీస్‌లే అధికార పార్టీకి అనుకూలంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి అరాచక శక్తులకు ప్రజలు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని, ఇలాంటి చర్యల కారణంగానే అనేక పోరాటాలు పుట్టుకొచ్చాయని,.పోలిసుల తీరు మారకపోతే ఉద్యమాలు పెద్దమొత్తంలో మొదలవుతాయన్నారు. అధికార పార్టీకి అనుకూలంగా పని చేస్తున్న అధికారులపై ఆధారాలతో సహా ఎన్నికల కమిషన్‌కు పంపించామని పేర్కొన్నారు. సమావేశంలో న్యాయవాదులు బెక్కం జనార్దన్, మనోహర్, కరుణాకర్‌గౌడ్, స్వదేశ్, మురళి, ఉమామహేశ్వరి, రవిప్రకాష్, శ్రీహరి, రాంనాథ్‌గౌడ్, శ్రీరామ్‌కుమార్ , మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

## ఎమ్మెల్యేకు బ్రహ్మోత్సవాల ఆహ్వానిక పత్రిక అందజేత

**వెల్దండ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో శివరాత్రి పర్వదినం రోజు 34వ వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని దేవాలయ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో వెల్దండ గ్రామం మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చురామకృష్ణ, సర్పంచ్ మట్టయాదమ్మ వెంకటయ్యగౌడ్, నాయకులు రాజశేఖర్, రషీద్, కృష్ణయ్యచారి, రాజయ్య, రామాచారి, పురుషోత్తంచారి, కిష్టాలుతో పాటు తదితరులు ఉన్నారు.

## శవ రాజకీయాలను ఖండించండి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డు నుండి బిజెపి పార్టీ కౌన్సిలర్‌అభ్యర్థిగా మహాదేవప్ప పోటీ చేయడం జరి గింది. ఆయన ఈరోజు మరణించడంపై కాంగ్రెస్ పార్టీని మంత్రి వర్యులు వాకిటి శ్రీహరిని బదనామ్ చేయడానికి బిజెపి పార్టీ ప్రయత్నించ డాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. మక్తల్ గల్లి నుండి ఢిల్లీ దాకా రాద్ధాంతం చేయడానికి ప్రయత్నించ డాన్ని బిజెపి శవ రాజకీయాల దివాల కోరుతనానికి నిదర్శనమని తెలుపుతున్నాము. శవాలపై రాజకీయాలు చేసే బిజెపికి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నామన్నారు. మహదేవప్ప చావడానికి బీజేపీ పార్టీ రాజకీయ విధానాలే కారణమని మేము ఆరోపిస్తున్నామని వాస్తవానికి బిజెపి తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి హైదరాబాదులో ఉన్నటువంటి మహాదేవప్పను తీసుకువచ్చి కౌన్సిలర్‌గా పోటీలో నిలబెట్టి మిగతా పోటీలో ఉన్న కౌన్సిలర్లకు ఇచ్చిన ప్రాధాన్యతను తనకు ఇవ్వకుండా వివక్షను చూపి ఒక ఎరుకలి కులానికి సంబంధించిన మహాదేవప్ప మరణానికి కారణమయ్యారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ గోలపల్లి నారాయణ, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గాయత్రి అనిల్ కుమార్, కరెమ్ హనుమంతు జుట్ల అంజప్ప, పొర్ల నరసింహ, పల్ల రాజేష్, కురుమయ్య, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం



**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** బిజెపి అభ్యర్థి ఎరుకలి మహాదేవ ఆత్మ హత్య చేసుకుని మహాదేవప్ప చనిపోతే పరామర్శించడానికి ఇంటికి ఎందుకు వెళ్లలేదని మంత్రి వాకిటి శ్రీహరిని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ప్రశ్నించారు. అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ వాళ్ళు చూస్తు న్నారని వాటిని అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన పట్టణంలో తన నివాసం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో మంత్రి అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష పార్టీ వాళ్ళని బెదిరిస్తూ అంతు చూస్తామని అంటున్నారని ప్రజాస్వామ్యవాదులు దీనిని ఖండించా లని ఆయన అన్నారు. మక్తల్ మున్సిపల్ 6 వార్డు అభ్యర్థి చనిపోవడం బాధాకరం. దేశంలో ఈ రోజు సంఘటన జరగడం సిగ్గుచేటన్నారు. మంత్రి శ్రీహరి చాటునకొందరు పోలీసులు పనిచేస్తున్నారు. అధికారం అనేది ఎవరి సొత్తు కాదని, మీరురేపు మేము ఈ విషయాన్ని ప్రభుత్వ అధికారులు గుర్తించాలన్నారు. మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నారు. మెజార్టీ సీట్లు గెలుచుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం మంత్రిగా ఉన్న వ్యక్తిని ఎంపీటీసీ, జడ్పీటీసీగా సహాయ సహకారం అందించారో ఎవరుచేశారోగుర్తుంచుకోవాలని ఆయనఅన్నారు. తన హయాంలో జరిగిన అభివృద్ధి పనులన్నీ తను చేశానని మంత్రి గొప్పలు చెప్పుకుంటున్నారని దీని తీవ్రంగాఖండిస్తున్నానని ఆయన అన్నారు. అంత కుముందు మాజీ ఎమ్మెల్యేరామ్మోహన్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్న మహాదేవపను ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యు లను పరామర్శించే వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నరసింహ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆశిరెడ్డి, మాగనూరు మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎల్లారెడ్డి, చందాపుర్‌అశోక్ గౌడ్ పాల్గొన్నారు.

## శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించండి: సర్పంచ్ మద్దిలేటి

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** వనపర్తి డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్‌కు టీపీసీసీ బీసీ విభాగం ఉపాధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ మద్దిలేటి, మండల యూత్ అధ్యక్షుడు గంగాధర్ యాదవ్ కలిసి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం అందజేశారు. మండల ప్రజలకు, ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ రంగ నాయక స్వామి వారి దేవాలయం ఉన్నందున అక్కడికి ప్రతి రోజు ఎంతో మంది భక్తులు వస్తుంటారు. కానీబస్ సౌకర్యం లేక చాలాఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ, ఉన్నత పాఠశాల కు వచ్చే విద్యార్థులు కూడా బస్సుసౌకర్యం లేకఇబ్బంది పడుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే చొరవ చూపి మండల కేంద్రానికి బస్సుసౌకర్యం కల్పించాలని డిపోమేనేజర్‌ని కోరారు. డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ ఖచ్చితంగా మండల కేంద్రానికి బస్సులు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని సర్పంచ్ మద్దిలేటి తెలియజేశారు.

## ఘంటసాలకు ఘన నివాళి


**నారాయణపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మహోన్నత గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర్ రావు నేటి తరం గాయకులు, గాయనులకు స్ఫూర్తిదాయకమని టీవీ, రేడియో గాయకుడు సంగ నర్సింహులు అన్నారు. భగవద్గీతలోని శ్లోకాలను సామాన్య ప్రజలకు కూడా అర్థమయ్యే విధంగా తన సుమధుర కంఠంతో ఆలపించి, భగవద్గీత సారాంశాన్ని నలుదిశల చాటిన మహానుభావుడు ఘంటసాల అని ఆయన కొనియాడారు. పట్టణంలోని బాలకేంద్రంలో సంగ నర్సింహులు ఆధ్వర్యంలో ఘంటసాల 52వ వర్ధంతి సందర్భంగా కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఘంటసాల ఆలపించిన భక్తిగీతాలు, గీతా శ్లోకాలను ఆలపిస్తూ ఆయనకు సంగీత నివాళిఅర్పించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, అథ్లెటిక్స్ కోచ్ హారిక, రామకృష్ణ, కళ్యాణి, వసంత్ పాల్గొన్నారు.
10ఎంబిఎన్ఆర్ 40: ఘంటసాలకు నివాళులర్పిస్తున్న దృశ్యం

## కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ అభ్యర్థి

**భూత్పూర్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నాల్గోవార్డు బీజేపీ అభ్యర్థి మండి మణ్యం మంగళవారం సాయంత్రం అధికార పార్టీ కాంగ్రెస్‌లో చేరారు. దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ కోరిక మేరకు తాను బీజేపీలో చేరినట్లు మణ్యం తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి..

- ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలతో రికార్డింగ్
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంట వరకు పోలింగ్
- మొత్తం 65 వార్డుల్లో ఎన్నికలు
- 131 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలకు సర్వం సిద్ధం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా బుధవారం జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాం త వాతావరణంలో, పారదర్శకంగానిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లాకలెక్టర్ మరియు జిల్లాఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ తెలిపారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి మున్సిపాలిటీల్లో ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ప్రణాళికతో జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉందన్నారు. మూడు మున్సిపాలిటీల్లోని 65 వార్డులకు గాను మొత్తం 243, మంది అభ్యర్థులుపోటీలో ఉన్నారని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం 629 మంది పీఓలు, ఓపీఓలతో పాటు వివిధ బాధ్యతలతో 2 వేల మందికిపైగా ఎన్నికల సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. మూడు విడుతల ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది కేటాయింపు పూర్తయ్యిందని పేర్కొన్నారు. ప్రిసైడింగ్ అధికారులకు, స్టేజ్2 రిటర్నింగ్ అధికారులకు మూడు విడుతలలో శిక్షణ అందించామని, పోలింగ్ కేంద్రాల్లో సీటింగ్ ఏర్పాట్లు, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్‌మెంట్లు నిబంధనల ప్రకారం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీలకు సంబంధించి 131 మంది పీఓలు, ఓపీఓలు మరియు రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు తెలిపారు.

**మున్సిపాలిటీలు పోలింగ్ మండలాల వారీగా ఓటర్ల వివరాలు...**

1) నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులు, 49 పోలింగ్ కేంద్రాలు, పురుష ఓటర్లు 17,460, మహిళా ఓటర్లు 17,918, మొత్తం 35,378, 2)కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22, వార్డులు, 44 పోలింగ్ కేంద్రాలు, పురుష ఓటర్లు 12,981, మహిళా ఓటర్లు 13, 053, మొత్తం 26,034, 3)కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 19 వార్డులు, 38 పోలింగ్ కేంద్రాలు, పురుష ఓటర్లు 9663, మహిళా ఓటర్లు 9807, మొత్తం 19470, నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని మూడు మున్సిపాలిటీల్లో బుధవారం జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 80, 882 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ తెలిపారు. వీరిలో 40,104 మంది పురుష ఓటర్లు, 40,778 మంది మహిళా ఓటర్లు ఉన్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత కోసం 35 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించి, ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్ ప్రక్రియను అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల ప్రవర్తనా నియమా వళిపై పోటీ చేస్తున్న అభ్యర్థులతో ఇప్పటికే ప్రత్యేక సమావేశాలు నిర్వ హించినట్లు తెలిపారు. జిల్లాలోని 131 పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియలను జిల్లా కలెక్టరేట్‌తో పాటు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుంచి నేరుగా వీక్షించేలా కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి ఓటరుతప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకొని 100 శాతం పోలింగ్ సాధించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ కోరారు.

# వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి కావాలి

- అంతర్జాతీయ స్థాయి విద్య లక్ష్యంగా యంగ్ ఇండియా గురుకులం
- గురుకుల నిర్మాణ పనుల్లో నాణ్యత, వేగం పాటించాలి
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల పనుల నాణ్యత ప్రమాణాలను పాటిస్తూనే, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను పెంట్లవెల్లిమండలంలో జేటప్రోల్ గ్రామంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్మాణ పనులు పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు., కొల్లాపూర్ నియోజకవర్గానికి రూ.200కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్యఅందించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి నిర్మాణ పనులు పూర్తి కావాలని సూచించారు. గురుకుల పాఠశాల నిర్మాణ పనులు అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, పనుల్లో వేగం పెంచేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుమారు 25 ఎకరాల ప్రభుత్వ భూమిలో విశాలమైన తరగతి గదులు, పాఠశాల భవనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాల నిర్మాణ పనులు ప్రభుత్వం నిర్దేశించిన మ్యాప్, ప్లాన్ ప్రకారమే జరుగుతున్నాయా లేదా అనే విషయాన్ని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనులు పక్కాగా ప్లాన్ ప్రకారమే సాగేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణం ద్వారా కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి శిక్షణ లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. భవన నిర్మాణ పనులను వచ్చే విద్యా సంవత్సరానికి అందుబాటులోకితీసుకువచ్చేలా ప్రణాళికాబద్ధంగాచేపట్టాలని, ఎప్పటి కప్పుడు పనులను పరిశీలిస్తూ రోజువారీ నివేదికలు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్‌వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్, ఇంజనీరింగ్ అధికారులు, పెంట్లవెల్లి తాహసిల్దార్ ఉన్నారు.

# భద్రతా కట్టుదిట్టం..

- మున్సిపల్ ఎన్నికలకు పోలీస్ బందోబస్తు
- 1148 మంది సిబ్బందితో సమగ్ర ప్రణాళిక
- 87 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు
- ప్రశాంత, నిష్పక్షపాత ఎన్నికలే లక్ష్యం
- మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి ధరావత్



పోలీస్ సిబ్బందికి సూచనలు జారీ చేస్తున్న ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్ మరియు దేవరకద్ర మునిసిపాలిటీల పరిధిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన, పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. ఈ ఎన్నికల సందర్భంగా మొత్తం 82 వార్డులలో, 143 పోలింగ్ లొకేషన్లలో, 320 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. అందులో87 క్రిటికల్ పోలింగ్ లొకేషన్లలో ఉన్నాయని తెలిపారు. ఎన్నికలు జరిగే మునిసిపాలిటీల పరిధిలో 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, దీనిని ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఇప్పటి నుండి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ చేరే వరకు అప్రమత్తత ఎలక్షన్ రోజు, ఎలక్షన్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్‌లకు చేరే వరకు పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండి, పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో పాటించాల్సిన నియమాలు, నిబంధనలను సిబ్బందికి వివరంగా తెలియజేశారు. ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వ్యక్తులు లేదా అవాంఛనీయ ఘటనలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలోకి ఎవరినీ అనవసరంగా అనుమతించరాదని, పోలింగ్ కేంద్రాలకు సెల్ ఫోన్లు, ఇంక్ బాటిల్స్ లేదా ఇతర నిషేధిత వస్తువులు తీసుకురాకుండా కఠినంగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. మొబైల్ రూట్ టీమ్‌లు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిఎన్నికల రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మొబైల్ రూట్‌లలో ఏదైనాసంఘటన జరిగితే, క్షణాలలో సంబంధిత మొబైల్ టీమ్‌లు సంఘటన స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించే విధంగా సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ తెలిపారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఏదైనా సమస్య లేదా అసాధారణ పరిస్థితి ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారంఅందించి, సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఎన్నికల బందోబస్తు నిమిత్తం మొత్తం 1148మంది పోలీస్ మరియు అనుబంధ సిబ్బందిని వినియోగించడం జరుగుతోందని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు చురుకుగా, బాధ్యతాయుతంగా, పూర్తిగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పనిచేయాలని ఎస్పీ డి.జానకి సూచించారు.

# పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు

- గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



పోలింగ్ కేంద్రంలను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాస రావు

**గద్వాల, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేసేందుకు అధికారులు, ఇతర సిబ్బంది పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం.సంతోష్ తెలిపారు. గోనుపాడు గ్రామం వద్దఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గద్వాల మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల్లోని 77 వార్డుల్లో 189 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ అధికారులకు సహకరించేందుకు రిటర్నింగ్, జోనల్ అధికారులు, మున్సిపల్, పోలీస్ యంత్రాంగం ఇతర సిబ్బంది కలిపి సుమారు 2000 మంది విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. పోలీస్ స్టేషన్లలో, వెలుపల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ నుంచి కూడా పోలింగ్ ప్రక్రియను మానిటరింగ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పోలింగ్ అధికారులకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఏమైనా సమస్యలు వస్తే వెంటనే జిల్లా ఎన్నికల యంత్రాంగం దృష్టికి తీసుకురావాలన్నారు. సున్నితమైన, సమ స్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరపున అవసరమైన బందోబస్తును నియమించినట్లు తెలి పారు. ఈ సందర్భంగా రూట్లవారీగా గద్వాల మున్సిపాలిటీలోని 37 వార్డులకు సంబంధించి ఏర్పాటుచేసిన కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ప్రిసైడింగ్ అధికారులు తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలని, ఏమైనా సామాగ్రి లేకుంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆయా పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రిసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్‌తో పాటు పోలింగ్‌కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని పరిశీలించి తగు సూచనలు చేశారు. పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత పోలింగ్ స్టేషనులకు మెటీరియల్‌తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరిస్తారన్నారు. ప్రిసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సాయంత్రంలోగా తమకు కేటాయించిన ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్‌అనంతరంరిసెప్షన్ కేంద్రానికి వచ్చే ప్రిసైడింగ్ అధికారులు బ్యాలెట్ బాక్స్‌లను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచే వరకు రిటర్నింగ్ అధికారులకు సహకరించాలన్నారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలోనే ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమును ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎస్పి మొగిలయ్య, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, తహసిల్దార్ మల్లికార్జున్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణానదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణ స్థల పరిశీలన



బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తున్న దృశ్యం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** తెలంగాణ – ఏపీ, రాష్ట్రాలను కలుపుతూ నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల వద్ద కృష్ణానదిపై నిర్మించనున్న ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మాణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పరిశీలించారు. ఈ సందర్భంగా రెవిన్యూ, అటవీ, జాతీయ రహదారి శాఖల అధికారులతో కలిసి వంతెన నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, భూసంబంధిత అడ్డంకులు, పరిపాలనా అనుమతుల మంజూరు తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో ఆరాతీశారు. తెలంగాణ భూభాగంనుండి ఆంధ్రప్రదేశ్ భూభాగం వరకు 1077 మీటర్ల పొడవున ఈ హైబ్రిడ్ కేబుల్ వంతెనను ఈపీసీ విధానంలో నిర్మించనున్నారు. వంతెన అందుబాటులోకి వస్తే నంద్యాల, తిరుపతి వెళ్లే ప్రయాణికులకు కర్నూలు మీదుగా వెళ్లాల్సిన అవసరం లేకుండా సుమారు 90 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఇది ఇరు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడమే కాకుండా పర్యాటకాభివృద్ధికి కూడా తోడ్పడుతుందని కలెక్టర్ తెలిపారు. కల్వకుర్తి నుంచి ప్రారంభమయ్యే 167వ జాతీయ రహదారి ప్రాజెక్టులో భాగంగా ఈ వంతెన నిర్మాణం జరుగుతోంది. ఈ ప్రాజెక్టు వల్ల కృష్ణానది పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి కూడా గణనీయమైన ప్రోత్సాహం లభించనుంది కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## అంతా గప్‌చుప్..

మొదటి పేజీ తరువాయి భాగం..

ఓటర్లు ఆయా పార్టీల అభ్యర్థులు సమర్పించుకునే కానుకలు, నజరానా లలాలూచితో తమ అమూల్యమైన ఓటును అమ్ముకుంటున్నారని పలువురు మేధావులు పెదవివిరుస్తున్నారు. ఆయా పార్టీలు మీవార్డులో ఏఏ పనులు చేయాలి..ఏఏ పథకాలు అమలు చేయాలన్న విషయాన్ని విస్మ రించి ఎన్నికలు రేపనగా డబ్బులు, మద్యం, కానుకలు సమర్పించుకుంటేచాలన్న భావన ప్రతీ పార్టీ అభ్యర్థుల్లో నెలకొంది. దీన్ని దృష్టిఓ ఉంచుకుని ఎన్నికల్లో పోటీ చేస్తూ, విచ్చలవిడిగా ఖర్చుచేస్తూ ఓట్లు దండుకుని గద్దెనెక్కుతున్నారన్న వాదనలు బాహాటంగా వినవస్తున్నాయి. ఓట్లను నోట్లతోనో..మద్యం, మాంసాలు, చీరలతోనూ కొనుక్కొవచ్చనే భావన నుంచి అభ్యర్థులు బయటకు రావాలంటే ఓటర్లలో నైతిక మార్పు రావాల్సిన అవసరమెంతైనా ఉందని పలువురు మేధావులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆ దిశగా ఇటు ఓటర్లు, అటు పార్టీలు అడుగేయాల్సిన అవసరమూ ఉందని పలువురు భావిస్తున్నారు.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజీ తరువాయి భాగం..

వెంట తీసుకురావాల్సి ఉంటుందని, గుర్తింపు కార్డు తీసుకురాని ఓటర్లకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించబడదనే విషయాన్ని ప్రతి ఓటరు గుర్తించాలని సూచించారు. వనపర్తి జిల్లాలోని 5 మున్సిపాలిటీల్లోని 80 వార్డులలో 1,17,441 మంది ఓటర్లు ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో సిసికెమెరాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో (మైక్రో అబ్జర్వర్లు) సూక్ష్మ పరిశీలకులను నియమించి నట్లు తెలిపారు. వనపర్తిలోని 33 వార్డుల్లో 64,190మంది ఓటర్లు, ఆత్మకూర్ 10 వార్డుల్లో 11,579, కొత్తకోటలోని 15 వార్డుల్లో 18,192 ఓటర్లు, ఆత్మకూరు 10వార్డుల్లో 11,579 ఓటర్లు, అమర్చింత మున్సి పాలిటీలోని 10 వార్డుల్లో9,147 మంది ఓటర్లకు 191పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది 20శాతం రిజర్వు సిబ్బందితో కలుపుకొని 230 మంది ప్రిసైడింగ్ అధికా రులు, 230మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 687మంది ఓ.పి.ఓ లను నియమించినట్లు తెలిపారు. వీరితో పాటు పోలీస్ సిబ్బంది, రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది సైతం విధులు నిర్వహించను న్నారు. ఎన్నికల సాధారణపరిశీలకులు జి.లక్ష్మీబాయి, వ్యయ పరిశీ లకులు శ్రీనివాసులు, అదనపు కలెక్టర్‌రెవెన్యూ ఎన్.ఖీమ్యానాయక్, అదనపుకలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్లు, సంబంధితతహశీల్దార్లు, ఎంపీడీఓలు డిస్ట్రిబ్యూషన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఎర్రగుట్ట చెక్‌పోస్ట్ వద్ద నగదు పట్టివేత

**నారాయణపేట, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేపడుతున్న తనిఖీల్లో భాగంగాన ఎర్ర గుట్ట చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించినట్లు సీఐ శివ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా యాదగిరి నుంచి మహబూబ్‌నగర్‌కు వెళ్తున్న మహబూబ్‌నగర్‌కు చెందిన మహమ్మద్ షఫీఅనే వ్యక్తిని తనిఖీ చేయగా, అతని వద్ద నుంచి రూ.1,17,000 నగదు లభ్యమైంది. అయితే ఆ నగదుకు సంబంధించి సరైన బిల్లులులేదా చెల్లుబాటు అయ్యే ఆధారాలు చూపించలేక పోయాడని పోలీసులుతెలిపారు. దీంతో ఎన్నికల నిబంధనల మేరకుఆ నగదును స్వాధీనం చేసుకొని, తదుపరి చర్యల నిమిత్తం గ్రీవియన్స్ కమిటీకి అప్పగించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అనుమా నాస్పద నగదు రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ప్రజలు ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.

## ఆన్లైన్ మోసాలకు విరుగుడు అప్రమత్తతే

**బిజినేపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** బ్యాంక్ అధికారులుగా నటిస్తూ ఫోన్ చేసి, వ్యక్తిగత సమాచారం, ఓటీపీలు, లింక్స్ క్లిక్ చేయమని అడిగేవారిని నమ్మవద్దని ఎస్బిఐబ్యాంక్ అధికారులు సూచించారు. ఉయ్యాలవాడ ఎస్బిఐ బ్యాంక్ ఆధ్వర్యంలో లింగసానిపల్లి గ్రామంలో ఆన్లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయకపోవడం, వ్యక్తిగత వివరాలను పంచుకోకపోవడం ద్వారా ఈ మోసాల నుండి సురక్షితంగా ఉండవచ్చన్నారు. బ్యాంకు అధికారులు ఎప్పుడూ కూడా ఫోన్ ద్వారా ఓటీపీలు, పిన్ నంబర్లు, లేదా పాస్వర్డ్‌లను అడగరని చెప్పారు. కేవైసీ అప్‌డేట్ అవసరమైతే, బ్యాంక్ బ్రాంచ్‌ను నేరుగా సందర్శించడం లేదా అధికారిక యాప్‌నుఉపయోగించడం సురక్షితంఅన్నారు. మోసానికి గురైనట్లయితే, వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ లేదా సైబర్‌క్రైమ్.జిఓవి.ఇన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్టలచంద్రకళ శ్రీరాములు, బంకమన్యపురెడ్డి, ఎల్. శ్రీనివాసులు, మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, తిరుపతయ్య, మాసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**కృష్ణ, ఫిబ్రవరి10 ప్రభాతవార్త:** కృష్ణ మండల కేంద్రంలోని గుడేబల్లూర్ గ్రామ చెక్పోస్ట్ దగ్గర కర్నాటక రాష్ట్రం నుండి తెలంగాణకు తరలిస్తున్న మద్యాన్ని మంగళవారం ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. సీఐ శ్రవణ్ కుమార్ వారి పోలీస్ బృందంతో జరిపిన తనిఖీల్లో భాగంగా ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సులో 2.25 లీటర్ల ఎన్డీపీ మద్యం 330 ఎంఎల్‌ల 4 బీర్ బాటిళ్లు పట్టుబడ్డాయి. స్వాధీనం చేసుకున్న మద్యం గోవా రాష్ట్రానికి చెందినదిగా అధికారులు గుర్తించారు. మద్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు సిఐశ్రవణ్ కుమార్ తెలిపారు. అక్రమంగా ఇతర రాష్ట్రాల నుండి మద్యాన్నితరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.